RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 03 సంచిక : 03 సోమవారం01-12-2025 పేజీలు : 8

## యూకేలో భారత విద్యార్థి హత్య

-కత్తులతో దాడి చేసిన దుండగులు

-ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన హర్యానా యువకుడు

-ఐదుగురు అనుమానితులను అరెస్టు చేసిన యూకే పోలీసులు

ఉన్నత చదువుల కోసం యూకే వెళ్లిన హర్యానా యువకుడు అక్కడ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ నెల 25న దుండగులు కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. బాధిత కుటుంబం, యూకే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హర్యానాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్‌లో ఉద్యోగి. ఉన్నత చదువుల కోసం ఉద్యోగానికి రాజీనామా చేసి ఈ ఏడాది ప్రారంభంలో యూకే వెళ్లాడు. ఈ క్రమంలో ఈ నెల 25న వోర్ స్టర్ లో విజయ్ పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడిన విజయ్ ను పోలీసులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ విజయ్ తుదిశ్వాస విడిచాడు.విజయ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన యూకే పోలీసులు.. విజయ్ పై దాడి చేసిన దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. విజయ్ హత్యకు గురయ్యాడని తెలిసి ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. విజయ్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి సహాయం చేయాలని విదేశాంగ శాఖకు, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీలకు కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి



2లో

- ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే నష్టం పెరిగిందని కేటీఆర్ విమర్శ
- బాధిత కుటుంబాలకు రూ. 30 లక్షల చొప్పున సాయం అందించాలని డిమాండ్

## అణచివేత ఉంటే జిహాద్ ఉంటుంది.. మౌలానా మదానీ సంచలన వ్యాఖ్యలు



2లో

- అణచివేత ఉంటే జిహాద్ తప్పదన్న మౌలానా మదానీ
- మైనారిటీల హక్కుల పరిరక్షణలో న్యాయవ్యవస్థ విఫలమైందని ఆరోపణ మదానీ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బీజేపీ

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం... 11 మంది దుర్మరణం



2లో

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే మా లక్ష్యం

- బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకే విజన్ డాక్యుమెంట్ : సీఎం రేవంత్ రెడ్డి
- 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా చర్యలు
- డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు
- డిసెంబర్ 9వ తేదీన విజన్ డాక్యుమెంట్ విడుదల





గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తుప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డిఅన్నారు. పారదర్శక విధానలతో అద్భుతమైన పాలసీని జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థికరాష్ట్రంగా నిలదొక్కునేందుకు విజన్‌డాక్యుమెంట్‌ను తయారు చేసినట్లు వెల్లడించారు.సంక్షేమ పథకాల అమలుకు విజన్ డాక్యుమెంట్‌రూపకల్పన చేశామని, విజన్ డాక్యుమెంట్-2047లోరెండు ప్రధాన అంశాలుగా విజన్,స్ట్రాటజీ ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలని పేర్కొన్నారు. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుందన్నారు.

విజన్ డాక్యుమెంట్‌లో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఐఎస్‌బీ, నీతిఆయోగ్ సంస్థల సహకారంతో విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. లమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకేప్రణాళికమైన అభివృద్ధికి చర్యలు : గ్రేటర్ హైదరాబాద్‌లో 4 రకాలుగా స్థానిక సంస్థల పాలన జరిగేదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను 3 విభాగాలుగా విభజించుకున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలపై ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలని ఆయన పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో సంక్షోభాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని విమానాశ్రాయాలు వస్తాయి : కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నామని, దీన్ని యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నామన్నారు. తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు త్వరలో రాబోతున్నాయన్నారు. "ఔటర్ రింగ్‌రోడ్డు అవతల ఇప్పుడు కొత్తగా రీజినల్ రింగ్‌రోడ్డు రాబోతుంది. సూత్రప్రాయంగా

మిగతా 2లో



## 'అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు'- యువత శక్తిపై మోదీ ప్రశంసలు

### మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ - పుణె యువత వీడియోను చూడగానే 'చంద్రయాన్-2' గుర్తుకొచ్చిందని వెల్లడి- హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం

అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు.ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్‌కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు

మిగతా 2లో



## గాజాలో 70,000 మంది మృతి - ఇంకా ఆగని మారణహోమం!

: ఇజ్రాయెల్ – హమాస్ యుద్ధం మొదలైనప్పటి నుంచి మరణించినవారి సంఖ్య 70,000 దాటిందని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ తాజాగా జరిపిన దాడుల్లో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆసుప్రతి వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి అక్టోబర్ 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కానీ మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతుండడం గమనార్హం.ఒప్పందం ఉల్లంఘిస్తున్నారనే ఆరోపిస్తూ గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. మరోవైపు గతంలో చేసిన దాడుల వల్ల శిథిలాల కింద చిక్కుకుపోయిన మృతదేహాలు బయటకు తీస్తుండడంతో మరణించినవారి సంఖ్య మరింత పెరుగుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు

మిగతా 2లో



## 'ఐబొమ్మ' వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను: సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

సీపీఐ అగ్రనేత కె.నారాయణ 'ఐబొమ్మ' వెబ్‌సైట్ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐబొమ్మ రవిని శిక్షించడం కంటే అసలైన సినిమా మాఫియాను ఉరితీయాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తాను కూడా ఐబొమ్మలో ఉచితంగా సినిమాలు చూశానని ఈ సందర్భంగా నారాయణ వెల్లడించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టికెట్ ధరలను రూ.600–700కు పెంచితే సామాన్యులు సినిమాలు ఎలా చూస్తారని ఆయన ప్రశ్నించారు. "కోట్లు ఖర్చుపెట్టి, టికెట్ ధరల కోసం అడుక్కుంటారు. సామాన్య ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం సాయం చేస్తుందా? కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వారిని ఐబొమ్మ రవి దెబ్బకొట్టారు" అని నారాయణ వ్యాఖ్యానించారు. ఒకరిని జైల్లో వేయడం వల్ల ప్రయోజనం లేదని, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని సూచించారు.వ్యవస్థలోని లోపాలను సరిచేయనంత కాలం ఇలాంటి వ్యక్తులు పుట్టుకొస్తూనే ఉంటారని నారాయణ హెచ్చరించారు.

## కొండగట్టులో భారీ అగ్నిప్రమాదం.. కోట్లలో ఆస్తి నష్టం



- కొండగట్టు వద్ద గత రాత్రి భారీ అగ్నిప్రమాదం 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధం
- సమ్మక్క జాతర కోసం నిల్వ ఉంచిన సరుకు బూడిద

2

## గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ: రేవంత్

2



# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే మా లక్ష్యం

కేంద్ర ఆమోదించింది. ఓఆర్ఆర్ 168 కిలో మీటర్లు ఉంటే ఆర్ ఆర్ఆర్ 320 కిలో మీటర్లతో అద్భుతమైన మణిహారంలా ఉండబోతుంది. దీన్ని పెరి అర్బన్ రీజియన్ ఎకానమీగా వ్యవహరించబోతున్నాం. కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ విధానాలు తీసుకువస్తున్నాం. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పాలసీ తీసుకువస్తున్నాం. ప్యూర్‌లో భాగంగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, బుల్లెట్ రైళ్లు వస్తాయి" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిక్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు : హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని రేవంత్ రెడ్డి అన్నారు. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను సులభంగా ఆకర్షించవచ్చని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తామని, కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మూడు అంశాలతో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేశామన్నారు. ఆదాయం పెంచి పేదలకు పంచే విధానంతోనే తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తయారు చేస్తామన్నారు.3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే మా లక్ష్యం : న్యూట్రిషన్ పెంచి నాణ్యమైన ఆహారం ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిలిపేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. భారత ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ భాగస్వామ్యం 5 శాతంగా ఉందని, దానిని, 10 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.బడా పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తాం : ప్రజాభవన్‌లో వార్ రూమ్ ఏర్పాటు చేశామని, దానిని ఉపముఖ్యమంత్రి భట్టి పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

తెలంగాణకు చైనా, జపాన్, జర్మనీ, సౌత్ కొరియా, సింగపూర్ దేశాలు ఆదర్శమని, పొరుగు రాష్ట్రాలతో తమ పోటీ కాదన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతోనే మా పోటీ అని సీఎం స్పష్టం చేశారు. ఆయా దేశాల నుంచి బడా పారిశ్రామికవేత్తలను ఆకర్షించి తెలంగాణకు పెట్టుబడులు తీసుకురానున్నట్లు తెలిపారు.డిసెంబర్ 13న ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ : డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు.

విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను పెద్దఎత్తున ప్రజలు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 13న ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ హైదరాబాద్ వస్తున్నారని, ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆయన ఆడతారని తెలిపారు.

# 'అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు'- యువత శక్తిపై మోదీ ప్రశంసలు

విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్‌వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్–2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్–2 వైఫల్యం తర్వాతే చంద్రయాన్–3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.

**'ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది'**

'2019 సంవత్సరంలో చంద్రయాన్–2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ ల్యాండర్‌తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్–3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్–3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్‌కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు.

**ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం**

'హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

**ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ**

'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్ఎస్ మాహీ నౌకను భారత నేవీకి అందించాం. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఎపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చే బిడ్‌ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు.

**'వందేమాతరం'తో స్వాతంత్ర్య కాంక్ష రగిలింది**

జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని తెలిపారు. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు" అని తెలిపారు.అంతేకాకుండా, భారత మహిళా కబడ్డీ జట్టు ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ ఆరంభం నుంచి చివరి వరకు ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు, గ్రూప్ స్టేజ్‌లోని అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించారు. సెమీ–ఫైనల్‌లో ఇరాన్‌పై 33%–%21 స్కోరుతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లారు. తుదిపోరులో చైనీస్ తైపీ జట్టును 35%–%28 తేడాతో ఓడించి విశ్వవిజేతగా నిలిచారు. "మన మహిళా క్రీడాకారులు కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించారు. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుంది" అని మోదీ పేర్కొన్నారు.

ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లోనూ భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. ఈ టోర్నమెంట్‌లో మన క్రీడాకారులు మొత్తం 20 పతకాలు సాధించారు. ఇందులో తొమ్మిది స్వర్ణాలు, ఆరు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి.అయితే, ఈ విజయాలన్నింటిలోనూ అంధుల మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచ కప్ విజయం అత్యంత ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచి కప్ గెలవడం వారి అసామాన్య ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ఈ విజయం తర్వాత తాను జట్టు సభ్యులను తన నివాసంలో కలుసుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు."మిత్రులారా, వీటన్నింటికన్నా ఎక్కువగా మన మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలవడంపై చర్చ జరుగుతోంది. విశేషమేమిటంటే, ఈ టోర్నమెంట్‌లో మన జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా గెలిచింది. ఈ జట్టులోని ప్రతి క్రీడాకారిణిని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారు. కేవలం రెండు రోజుల క్రితమే నేను ఈ జట్టును ప్రధానమంత్రి నివాసంలో కలిశాను. నిజంగా, ఈ జట్టు ధైర్యం, పట్టుదల మనకు ఎంతో నేర్పుతాయి. మన క్రీడా చరిత్రలోని గొప్ప విజయాలలో ఇదొకటి. ఇది ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ విజయాలు భారత క్రీడాకారుల అంకితభావానికి, కఠోర శ్రమకు నిదర్శనమని ఆయన కొనియాడారు.పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు.

# గాజాలో 70,000 మంది మృతి- ఇంకా ఆగని మారణహోమం!

70,100 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత నుంచి లెక్కవేస్తే మొత్తం 352 మంది మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది.

**యుద్ధం అలా మొదలైంది!**

2023 అక్టోబర్ 7న హమాస్ నేతృత్వంలోని ఉగ్రవాదులు దాదాపు 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను చంపేశారు. తరువాత 251 మందిని అపహరించారు. కాల్పుల విరమణ సహా ఇతర ఒప్పందాల ద్వారా కొంత మంది బందీలను విడుదల చేశారు. కానీ ఇంకా వారి దగ్గర అధికారికంగా 50 మంది ఉండిపోయారు. వీరిని ఇజ్రాయెల్ విడిపించుకోవడం కోసం భీకరదాడులు చేయడం ప్రారంభించింది.

**హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యం!**

హమాస్‌ను అంతం చేసేందుకు గాజాను పూర్తి స్వాధీనం చేసుకుంటామని గతంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చెప్పారు. గాజా సిటీని స్వాధీనం చేసుకున్నాక దాని అధికార పగ్గాలు స్నేహపూర్వక అరబ్ దళాలకు అప్పగించనున్నట్లు చెప్పారు. వాస్తవానికి ఇజ్రాయెల్ ఇప్పటికే గాజా సిటీలోని మూడొంతుల భూభాగాన్ని ఆధీనంలోకి తీసుకుంది.

**ట్రంప్ చొరవతో**

ఇజ్రాయెల్–హమాస్ మధ్య గాజా స్ట్రిప్‌లో సుదీర్ఘకాలంగా యుద్ధం జరిగింది. దీనిని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాలతో ఒక శాంతి సూత్రాన్ని రూపొందించారు. దీనిని భారత్, చైనా, రష్యాల సహా పలు ముస్లిం దేశాలు సమర్థించాయి. శాంతి ఒప్పందంలో భాగంగా హమాస్, తన చెరలోని బందీలు విడుదల చేయాలని, ఇజ్రాయెల్‌లో ఉన్న 2వేలకు పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ సూచించారు. అంతేకాదు నెతన్యాహూను ఈ శాంతి ఒప్పందానికి అంగీకరించేలా చేశారు. మరోవైపు, హమాస్‌కు కూడా డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఒక వేళ ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే, హమాస్‌కు నరకం చూపిస్తానని దిమ్మదిరిగేలా బెదిరించారు. దీనితో హమాస్ దిగివచ్చి, శాంతి ఒప్పందానికి అంగీకారం తెలిపింది.అక్టోబర్ 9న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయంపై ట్రంప్‌నకు అభినందనలు తెలిపారు. బందీల విడుదల, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయంపై ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు నెతన్యాహుకు చెప్పారు.

# 2080కల్లా భారత్‌లో జనాభా పెరుగుదల ఆగిపోద్ది- కారణం ఏమిటో తెలుసా?

2080 : భారత్‌లో జనాభా పెరుగుదల క్రమంపై కీలక అప్‌డేట్ వచ్చింది. 2080 సంవత్సరం నాటికి 180 కోట్ల నుంచి 190 కోట్ల రేంజులో దేశ జనాభా స్థిరీకరణ జరగొచ్చు. ఈవిషయాన్ని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా భారత్‌లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుతోందని, ఈ అంశం ప్రభావంతోనే 2080 నాటికి జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు.ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గానే ఉందని, ఇది 'రీప్లేస్‌మెంట్ లెవల్' 2.1 కంటే తక్కువని ఆయన చెప్పారు. జనాభా పెరుగుదలలో వేగం తగ్గిన తీరుకు ఈ గణాంకాలు నిదర్శనాల లాంటివన్నారు. 2000 సంవత్సరంలో భారత్‌లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' 3.5గా ఉండేదని, ఇప్పుడది కేవలం 1.9 లెవల్‌కు పరిమితమైందని అనిల్ చంద్రన్ పేర్కొన్నారు. టీఎఫ్ఆర్ రేటు భారీగా తగ్గిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు."భారతదేశ జనాభా భవిష్యత్తులో గరిష్ఠంగా 200 కోట్లలోపే ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి. ఈ లెక్కన 2080 సంవత్సరం నాటికి 190 కోట్ల రేంజులో మనదేశ జనాభా పెరుగుదల ఆగిపోవచ్చు. దేశ ప్రజల అక్షరాస్యతా స్థాయిలు పెరుగుతున్నాయి. ప్రత్యేకించి మహిళల అక్షరాస్యతా శాతం బాగా పెరిగింది. స్త్రీ, పురుషులు సరిసమానంగా ఆర్థిక అభివృద్ధి, కెరీర్ పురోగతి కోసం పోటీపడుతున్నారు. సంతానం విషయంలో భార్యల అభిప్రాయాలను సానుకూల కోణంలో స్వీకరించే వైఖరి భర్తల్లో ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే వారు కుటుంబ నియంత్రణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గర్భ నిరోధక సాధనాల వినియోగాన్నీ పెంచారు. ఏ వయసులోగా సంతానాన్ని పొందాలి? ఎంతమంది సంతానాన్ని పొందాలి? అనే దానిపై దంపతులు స్పష్టమైన క్లారిటీకి వస్తున్నారు. ఈ కీలక పరిణామాల ప్రభావంతోనే జనాభా పెరుగుదలలో వేగం తగ్గింది. ఫలితంగా చిన్న కుటుంబాల సంఖ్య పెరుగుతోంది" అని ఐఏఎస్పీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ తెలిపారు."దేశ అభివృద్ధి రేటుకు పూర్తి వ్యతిరేక దిశలో సంతానోత్పత్తి రేటు ఉంటుంది. నేటికీ భారత్‌లోని నిరక్షరాస్యుల సంతానోత్పత్తి రేటు 3కుపైనే ఉంది. కానీ అక్షరాస్యుల్లో సంతానోత్పత్తి రేటు 1.5 నుంచి 1.8 రేంజుకు పరిమితం కావడం సానుకూల అంశం. ప్రస్తుతం మన దేశంలో 'రీప్లేస్‌మెంట్ లెవల్ ఫెర్టిలిటీ' 2.1గా ఉంది. అంటే ఒక మహిళ సగటున ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలకు జన్మనిస్తోంది. ఒకవేళ సగటు సంతానోత్పత్తి రేటు దీన్ని మించి పెరిగిపోతే జనాభా పెరుగుతున్నట్లుగా భావించాలి. కానీ కేరళలో 1987– 1989 సంవత్సరాల వ్యవధిలోనే 'రీప్లేస్‌మెంట్ లెవల్' బాగా తగ్గిపోయి 1.5కు చేరింది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు బాగా తగ్గిపోయిన తీరుకు ఇది నిదర్శనం. బంగాల్‌లోనూ సంతానోత్పత్తి రేటు చాలా వేగంగా తగ్గుతోంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2013లో 1.7గా ఉండగా, 2023 నాటికి అది 1.3కు డౌన్ అయింది. అంటే సంతానోత్పత్తి రేటు 18 శాతం తగ్గిపోయింది. ప్రస్తుతం దేశంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటు బంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఉంది. వీటి తర్వాతి స్థానంలో దిల్లీ ఉంది" అని అనిల్ చంద్రన్ వివరించారు."దేశంలో ఓ వైపు జననాల రేటు తగ్గుతుంటే, మరోవైపు ప్రజల ఆయుర్దాయం క్రమంగా పెరుగుతోంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో జరుగుతున్న పురోగతుల వల్ల ప్రజల జీవితకాలం పెరుగుతోంది. సగటున 60 ఏళ్లకుపైగా జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల వయో వృద్ధుల సంరక్షణ విషయంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి.

## కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో సుమారు 30 దుకాణాలు పూర్తిగా కాలిపోయి, దాదాపు కోటి రూపాయల ఆస్తి నష్టం జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం అప్పులు చేసి దుకాణాలు పెట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని విచారం వ్యక్తం చేశారు.అగ్నిమాపక శకటాలు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోకపోవడమే నష్టం పెరగడానికి ప్రధాన కారణమని కేటీఆర్ విమర్శించారు. జగిత్యాల ఫైరింజన్ మరమ్మతులో ఉండటం, వచ్చిన మరో ఇంజన్ పనిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కేటీఆర్ అభినందించారు. నష్టపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించకపోతే, పార్టీ తరఫున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## కొండగట్టులో భారీ అగ్నిప్రమాదం.. కోట్లలో ఆస్తి నష్టం

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో శనివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో దాదాపు 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. వ్యాపారులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.గత రాత్రి 11 గంటల సమయంలో కొండగట్టు ఘాట్ రోడ్డులోని అభయ హనుమాన్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న బొమ్మల దుకాణాల్లో మంటలు చెలరేగాయి. సమీపంలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు భారీ ఎత్తున బొమ్మలను కొనుగోలు చేసి దుకాణాల్లో నిల్వ ఉంచారు. ఒక్కో దుకాణంలో రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల విలువైన సామగ్రి ఉన్నట్లు తెలుస్తోంది.ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేసరికి దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. తమ కళ్లెదుటే సర్వస్వం కాలిపోవడంతో వ్యాపారులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి రోదనలతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మల్యాల, ధర్మపురి సీఐలు రవి, రాంనర్సింహారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ: రేవంత్ సర్కారుపై హరీశ్ ఫైర్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని, వారి మధ్య 'గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ' నడుస్తోందని ఆయన ఆరోపించారు. కల్వకుర్తికి చెందిన పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర ప్రయోజనాలను, హక్కులను కాపాడటంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు బాకీ పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను 'మా బాకీ పైసలు ఎప్పుడు ఇస్తారు?' అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తేలేకపోయారని విమర్శించారు. పక్క రాష్ట్రాలకు కేంద్రం వేల కోట్లు కేటాయిస్తుంటే, తెలంగాణకు మాత్రం మొండిచెయ్యి చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో కళకళలాడిన హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలు రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల వెలవెలబోతున్నాయని, రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని దుయ్యబట్టారు.గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజలు నిలదీయాలని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## అణచివేత ఉంటే జిహాద్ ఉంటుంది.. మౌలానా మదానీ సంచలన వ్యాఖ్యలు

జమియత్ ఉలేమా–ఎ–హింద్ అధ్యక్షుడు మౌలానా మహమూద్ మదానీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అణచివేత ఉంటే జిహాద్ ఉంటుందంటూ ఆయన చేసిన ప్రకటనపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. రాజ్యాంగ సంస్థలను సవాలు చేస్తూ ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు.మైనారిటీల రాజ్యాంగ హక్కులను కాపాడటంలో న్యాయవ్యవస్థ విఫలమైందని మదానీ ఆరోపించారు. బాబ్రీ మసీదు, ట్రిపుల్ తలాక్ వంటి కేసుల్లో ప్రభుత్వ ఒత్తిడితోనే కోర్టులు తీర్పులు ఇస్తున్నాయని ఆయన విమర్శించారు. రాజ్యాంగాన్ని కాపాడలేనప్పుడు సుప్రీంకోర్టును 'సుప్రీం' అని పిలవడానికి కూడా అర్హత లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. 'లవ్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్' వంటి పదాలతో పవిత్రమైన జిహాద్‌ను వక్రీకరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మదానీ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే రామేశ్వర్ శర్మ తీవ్రంగా స్పందించారు. దేశంలో కొత్త జిన్నాలు పుట్టుకొస్తున్నారని, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మదానీపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మదానీ లాంటి వాళ్లే టెర్రరిస్టులను, జిహాదీలను తయారు చేస్తారని, దేశంలో అశాంతి సృష్టించే వారిని సుప్రీంకోర్టు ఉరితీస్తుందని శర్మ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, హద్దుల్లో ఉండాలని ఆయన హెచ్చరించారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం... 11 మంది దుర్మరణం

**శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన**

**కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య**

**వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం**

తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**తొలి అక్షరం/ రామన్నపేట,నవంబర్ 30:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట కేంద్రంలో నామినేషన్ సేకరణ ప్రక్రియ ఆదివారం రోజున ప్రారంభించారు.రామన్నపేట నామినేషన్ కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ కేంద్రం వద్ద ఎక్కువమంది గుమికూడదని, నామినేషన్ వేసే అభ్యర్థులు మరియు బలపరిచే అభ్యర్థులను మాత్రమే లోనికి అనుమతించాలన్నారు.ఆదివారం రోజున మండల వ్యాప్తంగా సర్పంచ్ పోటీలో 23 మంది,వార్డు మెంబర్ల 11 మంది నామినేషన్లు వేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహుదూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు,నామినేషన్లను సేకరించే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించండి సిరిగిరెడ్డి మల్లారెడ్డికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**రామన్నపేట నవంబర్ 30:**రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామ సర్పంచి అభ్యర్థిగా ఏటేల్లి. పరమేష్ కి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపినారుఎమ్మెల్యే వేముల వీరేశం ప్రధాన అనుచరుడుశోభనాద్రిపురంయువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎటేల్లి. పరమేష్ నీఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ అధ్యక్షులు మమ్మద్ జమీరుద్దీన్ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి శ్రీను నాయకులు కొండ కింది శేఖర్ రెడ్డి శ్రీనివాస్ కొండ కింది భూపాల్ రెడ్డి పులిపలుపుల సాయికిరణ్ నల్లబోలు లింగయ్య పబ్బతి జాంగిర్ బొడిగె కిరణ్ కుమార్ ముక్కామల పాపయ్య ముక్కామల సతీష్ గోగు సైదులు బోడిగే పెద్ద నరేష్ గంగావతి ఆంజనేయులు ముక్కామల మహేష్ కడారి సతీష్ ముక్కామల రమేష్ బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర నరేష్ ఏరుకట్ల నరసింహబుడిగా ఆంజనేయులు బొడిగె రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చిరుమర్తి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిక



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 30:**రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సోమనబోయిన రవి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సోమనబోయిన రవి ని వారు ఎంపిక చేయగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు..వారితోపాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి బల్లెం నర్సింహ, సీనియర్ నాయకులు ముద్రబోయిన శ్రీశైలం, కన్నెబోయిన శ్రీను, కన్నెబోయిన శేఖర్, పోగుల వెంకటయ్య మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు...ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం గ్రామ మాజీ సర్పంచ్ పిట్టె కృష్ణారెడ్డి మాజీ ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్ గ్రామ శాఖ కార్యదర్శి గుండాల మల్లేశం నాయకులు ముక్కామల శ్రీను కిన్నెర మహేష్ కన్నెబోయిన మల్లేశం నల్ల యాదయ్య నల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది

### అత్యధిక సంఖ్యలోబీసీ అభ్యర్థులను గెలిపించగలరు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు



**రామన్నపేట నవంబర్ 30:**రామన్నపేట మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో వార్డు మెంబర్లను సర్పంచ్ అభ్యర్థులను బీసీ బిడ్డలను గెలిపించాలనిసర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) పత్రికా ప్రకటనలో తెలిపినారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బాయ్స్ లకు స్వేటర్ల పంపిణీ





**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ వస్తం) నవంబర్ 30** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం పేపర్ బాయ్స్ లకు స్వెటర్లను పంపిణీ చేశారు. అనంతరం లావణ్య మెడికల్ నిర్వాహకులు మాదారపు వేణుగోపాల్ తండ్రి మాదారపు కృష్ణమూర్తి జ్ఞాపకార్థం మెడికల్ షాప్ ముందు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా పిడిజి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేపర్ బాయ్స్ లు తెల్లవారుజామున చలిలో వణుకుతూ పేపర్లను వేస్తున్నారని, అందుకు గమనించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వేటర్లను అందజేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రామ నర్సయ్య మాట్లాడుతూ పేపర్ బాయ్స్ లు తెల్లారక ముందే వివిధ పత్రికలను పాఠకులకు అందజేస్తున్నారని అన్నారు. సేవలందిస్తున్న పేపర్స్ పేపర్ బాయ్స్ లకు ఆనందం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సీలు లయన్ దామెర సరేష్, లయన్ డాక్టర్ యాదగిరి రెడ్డి, లయన్ విశ్వేశ్వర రావు, పి.వెంకటేశ్వర్లు క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజీనపల్లి శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ లయన్ బోనగిరి శంకర్, లయన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న జర్నలిస్టుల సమస్యలపై మహా ధర్నా

### టీయుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యూజే (ఐజెయు) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో డిసెంబర్ 3న మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ తెలిపారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు పెద్దపెట్టున నినాదాలు చేశారు.అనంతరం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తాత్సార దోరణి అవలంబిస్తూ కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఈ క్రమంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు వడిసెంబర్ 3న హైదారాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్రసమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమానికి జాతీయ,రాష్ట్ర,జిల్లా,మండల కమిటీల నాయకులు,యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్,జాతీయ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య,సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సీనియర్ నాయకులు సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్రప్రసాద్,దేవేందర్,ఎండి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం కల్పించండి.. అభివృద్ధి చేస్తా

### కొందుర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంట్ల మనోహర్

### మీ నమ్మకాన్ని వమ్ము చేయను

### కొందుర్గు గ్రామ సర్పంచ్అభ్యర్థిగా వస్తున్నా..నన్ను ఆశీర్వదించండి ప్రజలారా..

### సేవ చేసి రుణం తీర్చుకుంటా

### ప్రజా ఆశీర్వాదంతోనే ఈ నామినేషన్ దాఖలు చేశాను



**తొలి అక్షరం/కొందుర్గు, నవంబర్30** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొందుర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గంట్ల మనోహర్ నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.....గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో, ప్రజల ఆశీర్వాదాలను అందిపుచ్చుకుంటూ, శుక్రవారం సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన, మహిళల సాధికారత, యువత శ్రేయస్సు, మౌలిక సదుపాయాల విస్తరణ తమ ప్రాధాన్య లక్ష్యాలుగా ప్రకటించారు. మీ సమస్యల పై పోరాడి పరిష్కారం మార్గం చూపే విధంగా నడుచుకుంటానని ఆశాభవాని వ్యక్తం చేశారు. ఓటు ద్వారా తమ మద్దతు తెలపాలని అభ్యర్థించారు.నామినేషన్ దాఖలు సందర్భంలో గ్రామ ప్రజలు, అనుచరులు,పెద్దలు బాల్ రాజ్, శాంత్ కుమార్ హాజరై మద్దతు తెలియజేశారు. సామాజిక న్యాయం, అభివృద్ధి, సమాన అవకాశాలు ఈ మూడు ఆధారాల మీద గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని కొందుర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంట్ల మనోహర్ సంకల్పం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ బీఆర్ఎస్ లో చేరికలు

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న చేగూర్ కాంగ్రెస్ నేతలు

### కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలిపిన అంజయ్య యాదవ్






**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 30**నందిగామ మండలం చేగూర్ గ్రామానికి కాంగ్రెస్ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ తన అనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ రోజు షాద్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం అంజయ్య యాదవ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడిచిన రెండు సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి చేసిందో ప్రజలు గమనిస్తున్నారని, కేసీఆర్ లేని లోటు మన కళ్ళ ముందు కనిపిస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు గులాబీ పార్టీ మద్దతుదారులు భారీ మెజార్టీతో గెలుపొంది గ్రామపంచాయతీల పీటలపై కూర్చుంటారని స్పష్టం చేశారు. గులాబీ పార్టీలో చేరిన వారిలో మంగళి చంద్రమౌళి, మరికల్ నరేష్ గౌడ్, సోలిపేట వేణు, మలపురం సుమన్, శ్రీకాంత్ గౌడ్, బంటారం వెంకటేష్ గౌడ్, కారటి శ్రీను యాదవ్, సోలిపేట అభి,మరికల్ దినేష్, పబ్బె జంగయ్య, రేనట్ల కార్తీక్ గౌడ్, దతగల యాదగిరి, బండ్ల రమేశ్, బోల్గాం ప్రవీణ్, గోష్టి శివ, వెంకట్ స్వామి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు పద్మా రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, జెట్ట కుమార్, రాజు పాల్గొన్నారు.


## మంచి మనసున్న వ్యక్తి,సామాజిక బాధ్యతగా సేవలో నిమగ్నమైన మన చందు నాయక్

**ఈసారి కూడా సర్పంచ్ గా చందు నాయక్ గెలుపు**

**పోయినసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం**

**ఈ సారి కూడా మళ్ళీ అతన్నే ఎన్నుకుంటాం**

**మీ నమ్మకాన్ని వమ్ము చేయను**


Vasavi Clubs International®
(Regd. No. 800/2008)

FORMAT NO : 1010

PRESIDENT, SECRETARY, TREASURERS ELECTED FOR SUCCEEDING YEAR

The following format to be filled by the General Secretary of the Club for the year 2026 and send the copies to International Secretariat & Governor Office on or before 10th November (Preferably PSTs to be declared during Governor's Official Visit).

Name of the Vasavi Club SHADNAGAR(709) Dist. V.102 A, Reg. Zone
Bank Name Branch
A/C.No IFSC Code

President
Name : Vn. GUNTHA SATHYA NARAYANA
Address : 1-2-76/2 padmavathi colony Shadnagar
Dist. Ranga Reddy Pin Code 509216
Date of Birth : 10.03.1966 Date of Marriage 11.03.1992
Tel. : (STD) Office Resi Mobile 9392639172
e-mail id : guntha sathyanarayana @ gmail.com
Membership No.

General Secretary
Name : Vn. GAJAWADA YASHWANTH RAJ Guptha
Address : 11-128 College Road Shadnagar
Dist. Ranga Reddy Pin Code 509216
Date of Birth : Date of Marriage
Tel. : (STD) Office Resi Mobile 7842343706
e-mail id : g y r Gupta . com
Membership No.

Treasurer
Name : Vn. SOMA SRINIVASULU
Address : 3-115 padmavathi colony Shadnagar
Dist. Ranga Reddy Pin Code 509216
Date of Birth : 1970 Date of Marriage 05.05.1990
Tel. : (STD) Office Resi Mobile 8099655815
e-mail id : Soma Srinivas e mail.com 45
Membership No.

President
Vn.

General Secretary
Vn.

**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 30**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామం లో ఎన్నికల వేడి మొదలైంది. పోయినసారి ఎన్నికల్లో చందు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ ప్రజలు.ఈసారి కూడా అతనికే గ్రామ ప్రజలు పెద్దఎత్తున మద్దతూ తెలుపుతూ అతన్నే సర్పంచ్ గా గెలిపించుకునేందుకు రెడీ అవుతున్నారు. ఉప్పరిగడ్డ గ్రామం పై పూర్తి అవగాహనా కలిగి ఉన్న నాయకుడిగా గ్రామం అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకొచ్చిన నాయకుడిగా చందు నాయక్ కు మంచి పేరుంది. గ్రామం లో ఏ సమస్యలు ఉన్న ముందుండి కొట్లాడి సమస్య ను పరిష్కరించే నైపుణ్యం ఉన్న నాయకుడిగా చందు నాయక్ కు పేరుంది. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ నాపై నమ్మకం తో ఆశీర్వదిస్తూ నన్ను ముందుకు నడుపుతూ నాకు చెదోడు వాదోడు గా ఉంటూ మీ సమస్యలపై పోరాడి పరిష్కార మార్గం చూపే విధంగా నడుచుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశారు. నాకు అవకాశం కల్పిస్తున్నందుకు వారికి ఎప్పుడు కృతజ్ఞుడై ఉంటానని గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడుతానని తెలిపారు.

## ఏకగ్రీవంగా 7వ వార్డు సభ్యులుగా శమంతఈశ్వర్ నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 30**ఫరూక్ నగర్ మండలం దేవునిబండతండా గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యునిగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ ధాఖలు చేసిన శమంతఈశ్వర్ నాయక్ పై ఎవరు పోటీ చేయకపోవడంతో ఆ వార్డు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు మరియు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలు ఇచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తామని వారు అన్నారు.

## గుడ్‌న్యూస్.. గ్యాస్ సిలిండర్ ధరల్లో భారీ మార్పులు.. ఈ సారి ఎంత తగ్గాయంటే..?




డిసెంబర్ 1 వచ్చేసింది. దేశవ్యాప్తంగా ఈ రోజు నుంచి అనేక మార్పులు చోటుచేసుకోనున్నాయి. గ్యాస్ ధరలు, బ్యాంకింగ్స్‌తో పాటు ప్రజలను ప్రభావితం చేసే పలు మార్పులు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రతీ నెలా 1వ తేదీ వచ్చిందంటే.. గ్యాస్ ధరలు ఖచ్చితంగా మారుతూ ఉంటాయి. ఆయుల్ కంపెనీలు కొత్త గ్యాస్ ధరలను ప్రకటిస్తూ ఉంటాయి. దీంతో ప్రతీ నెలా ఒకటో తేదీ వచ్చిందంటే సామన్యులు, హోటల్ యజమానులు గ్యాస్ ధరల గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. గ్యాస్ ధరల్లో కొంచెం మార్పు చేసుకున్నా.. సామాన్యులపై ఎక్కువ ప్రభావితం చూపుతుంది. అందుకే గ్యాస్ ధరలపై ఎప్పుడూ అందరి దృష్టి ఉంటుంది. ఇవాళ ఆయిల్ కంపెనీలు గ్యాస్ ధరలు ప్రకటించాయి. ఏం మార్పులు చోటుచేసుకున్నాయో ఇప్పుడు చూద్దాం.కమర్షియల్ పనుల కోసం ఉపయోగించే వాణిజ్య సిలిండర్ ధర కాస్త తగ్గింది. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ.10 తగ్గించాయి. నవంబర్ నెలలో రూ.5 తగ్గించగా.. అక్టోబర్‌లో రూ.12.50 పెరిగింది. అంతకుముందు ఆరు నెలలు ధరలు తగ్గాయి. గత కొద్ది నెలలుగా వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గుతుండగా.. దీని వల్ల హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు ఊరట కలుగుతోంది. ఈ తగ్గింపుతో ప్రస్తుతం ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.1580.50గా ఉంది. దీనికి ముందు దాని ధర రూ.1590గా ఉంది. ఇక కోల్‌కత్తాలో రూ.1684గా ఉండగా.. ముంబైలో రూ.1531, చెన్నైలో రూ.1739గా కొనసాగుతోంది.ఇక ఇళ్లల్లో ఉపయోగించే డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధరల్లో మాత్రం కొద్ది నెలలుగా ఎలాంటి మార్పు లేదు. అవి కొద్ది నెలలుగా స్థిరంగా కొనసాగుతున్నాయి. చివరిసారిగా 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధరల్లో ఏప్రిల్‌లో మార్పులు జరిగాయి. ప్రస్తుతం ఢిల్లీలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.853గా ఉండగా.. కోల్‌కత్తాలో రూ.879, ముంబైలో 8552, చెన్నైలో 868గా ఉంది. ఇక హైదరాబాద్‌లో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.861.96గాఉంది.

# రానున్న కాలం బీసీ రాజ్యమే..!

**జాతీయ బిసి జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప**

**ఉద్యమ ఉజ్వల పుస్తక ఆవిష్కరణ**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 30** రానున్న కాలం బీసీ రాజ్యమేనని జాతీయ బిసి జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప వెల్లడించారు.షాద్ నగర్ పట్టణంలో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆయనకు సంబంధించిన ఉద్యమ ఉజ్వల పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ జనసేన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు చంద్రశేఖర అప్ప ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. బీసీ మేధావులు బలమైన ఉద్యమం చేపడితే పాలకులు దిగివచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. బీసీలకు భిక్షం వద్దు, రాజ్యంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం అత్యంత బలంగా ఉందని, అందుకు రాజ్యాంగాన్ని సవరించి, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద కులాలకు గౌరవం అధికారం ద్వారానే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. బీసీ జనసేన ద్వారా



నియోజకవర్గంలో పాటు అనేక ప్రాంతాల్లో విస్తరించి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని ఆర్ కృష్ణయ్య సూచనల సలహాల మేరకు బీసీ జనసేన అనేక రాజలేని పోరాటాలు చేసేందుకు ముందుకు సాగుతామని అన్నారు. ఈ సందర్భంగా పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బీసీ జనసేన నాయకులు జక్కుల జలజ భాగ్యలక్ష్మి గౌడ్, స్రవంతి రాజ్ అరుణ్ గౌడ్, రాములు, జమాల్పూర్ చందూలాల్ తంగేడి పల్లి శంకర్ జూపల్లి చంద్రశేఖర్ మల్కాపూర్ రవి పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ చొరవ.. యజమాని ఔదార్యం..

**పరిశ్రమ కార్మికుడి కుటుంబానికి రూ. 12 లక్షల సాయం..**

**పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందడంతో గ్రామస్తుల అభినందనలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 30**పరిశ్రమలో పనిచేసే ఓ కార్మికుడు అనారోగ్యంతో కన్నుమూశాడు.. అతని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపించిన చొరువ, యజమాని ఔదార్యంతో అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందింది. వివరాలకు వెళితే నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన ఇటుక పల్లి బాలయ్య (50) గత 12 సంవత్సరాలుగా మండలంలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో ఉన్న ఆల్మో కంపెనీలో వర్కర్ గా పని చేస్తున్నాడు. అయితే కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో అతని కుటుంబ పరిస్థితి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేలపల్లి శంకర్ కంపెనీ యజమాని ఎండి హుస్సేన్ సేట్ తో మాట్లాడి అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీనిపై స్పందించిన యజమాని హుస్సేన్ అతని కుటుంబానికి తక్షణమే రూ. 12 లక్షల ఆర్థిక సహాయాన్ని



అందజేశారు. అంతేకాకుండా అతని అంత్యక్రియల కోసం రూ. 25000 అదనంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, ఆల్మో కంపెనీ యజమాని ఎండి హుస్సేన్ సేట్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# పార్లమెంటు శీతాకాల సమావేశాలు- ఢిల్లీ పేలుడుపై చర్చించాలని విపక్షాలు డిమాండ్

: సోమవారం నుంచి జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశాలు వాడీవేడిగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మొత్తం 14 బిల్లులు ప్రవేశపెట్టేందుకు సిద్ధంకాగా, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. ఢిల్లీ పేలుడు నేపథ్యంలో జాతీయ భద్రత, రైతు సమస్యలను ప్రస్తావిస్తామని స్పష్టం చేశాయి. డిసెంబర్ ఒకటి నుంచి 19వ తేదీ వరకూ మొత్తం 15 రోజులపాటు ఉభయసభలు సమావేశం కానున్నాయి.శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో భారీ సంస్కరణల ఎజెండాను ముందుకు తీసుకురానుంది. వీటిలో అణు ఇంధనం, సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్, ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు, కార్పొరేట్, బీమా, జాతీయ రహదారులు, మధ్యవర్తిత్వం-రాజీ చట్టాల సవరణ బిల్లులు ఉన్నాయి. అణు ఇంధన బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం అణువిద్యుత్ ఉత్పత్తి రంగంలోకి ప్రైవేటు, ప్రభుత్వేతర సంస్థలకు తలుపులు తెరుస్తోంది.

'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ బిల్లుపై దుమారం'

అత్యంత సున్నితమైన అణు ఇంధన రంగంలోకి ప్రైవేటు వారిని ఆహ్వానించడం ఎంత వరకు సురక్షితమనే ప్రశ్న ఉత్పన్నమవుతుండగా ఈ అంశంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడడం ఖాయంగా కనిపిస్తోంది. ఉన్నత విద్యారంగంలో అతిపెద్ద సంస్కరణగా చెప్పుకొనే 'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ బిల్లు'కూడా దుమారం రేపే సూచనలున్నాయి. ప్రస్తుతం సాధారణ, సాంకేతిక విద్యారంగాలను నియంత్రిస్తున్న యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈల స్థానంలో కొత్తగా ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతోంది.దీని వల్ల ఉన్నత విద్యారంగంపై కేంద్రం ఆధిపత్యం పెరిగి రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పుడున్న



సెబీ, డిపాజిటర్స్, సెక్యూరిటీ కాంట్రాక్ట్ చట్టాల్లోని నిబంధనలన్నింటినీ విలీనం చేసి ఏకీకృత కోడ్‌ను తీసుకురావడానికి కేంద్రం 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లును ప్రవేశపెడుతోంది. ఈ బిల్లు కారణంగా అధికారాలన్నీ సెబీ చేతుల్లో కేంద్రీకృతమవుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల నోటిఫై చేసిన లేబర్ కోడ్‌లను దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో విపక్షాలు వాటిపైనా చర్చకు పట్టుబట్టే వీలుంది.మరోవైపు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలోనూ విపక్షాలు ఈ అంశాన్ని ప్రస్తావించాయి. ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ అంశాలపై చర్చించేందుకు సుముఖంగా లేదనే విషయం అఖిలపక్ష సమావేశంలో అర్థమైందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.

ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు!

"ఎస్ఐఆర్ అంశాన్ని విపక్షాల్లో ప్రతిఒక్కరూ ప్రస్తావిస్తున్నారు. విపక్షాలు ప్రస్తావించిన అనేక అంశాలపై చర్చిస్తున్నప్పుడు ఎస్ఐఆర్‌పై ఎందుకు చర్చించరు. మీకు ఈ విషయం తెలుసా? కొద్దిరోజులుగా ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు. పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇది చాలా తీవ్రమైన అంశం. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది.

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది.రుణాలు తీసుకునే రైతులకైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్గా నియమించింది.దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాల్కెన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏద్కెనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**



1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505

. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732

. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773

. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు

. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538

2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు

3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు (ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)

4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు

5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు

6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు

7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం

8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు

9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు

10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం

11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం

12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూల్కై -8)

13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019

14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు

15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి

16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం

17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం

18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు

19. శనగ రైతులకు క్వింటాల్కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు

20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం

21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్హౌస్ ఏర్పాటుకు చర్యలు

22. త్వరలో సహకార రంగంలోని డ్కెరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్

23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు

24. ఇన్పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు

25. త్వరలో చిరుధాన్యాల బోర్డు

26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు

27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం

28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు


29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు

30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.




ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి.అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి.నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫిన్ ఏ 0.8 మి.లీ. గోలీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంద్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి.సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి.దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.

రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథ్కెల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి.బొప్పాయిలో జూల్కై-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు.సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి.ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగలు కన్పించిన వెంటనే డ్కెఫెన్కొనజోల్ 25% ఇ.సి.0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథ్కెల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి.0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.


తోటపంటలు:జీడిమామిడి తోటలలో జూల్కై నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూల్కై నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి.కొబ్బరి చెట్టుపైభాగము శుభ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వ కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్థమును శుభ్రం చేసి, పుండుపై కోల్తార్ లేక జపాన్ బ్లాక్ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.



**మొవ్వకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్చమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును).తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి.విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.



క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్లో సాగు చేసుకొనే కాప్సికం నారును నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వ మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి.కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నభేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును.ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి.కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్వీడర్తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డ్కెమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:**గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి.పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డ్కెకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి.మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూల్కైలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల మధ్య 30-45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను (65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. సూటి రకాల్కైతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాల్కైతే పాదుకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. సాళ్ళ మధ్య 75 సెం.మీ., పాదుల మధ్య 30-45 సెం.మీ. ఎడం ఉండేటట్లు చూసుకోవాలి.నాటుటకు 10 రోజుల ముందే పొలంచుట్టూ 2-3 వరుసలలో జొన్న/ మొక్కజొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను ఇమిడాక్లోప్రిడ్ (5 మి.లీ./10 లీ.) మరియు కార్బెండజిమ్ (10 గ్రా./10 లీ.) కలిపిన మందు ద్రావణంలో 20 నిమిషాలు ముంచిన తరువాత నాటుకోవాలి.


# మిసిమి జడకు పసిమి తళుకు



మిసిమి జడకు పసిమి తళుకు ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ఇక్కడ కండ్లను కట్టిపడేసేలా కనిపిస్తున్నది కిషన్‌దాస్ జువెలరీ సంస్థ రూపొందించిన మేలిమి బంగారు జడ.

బర్మీస్ రూబీ, పోల్కీలను జతచేసిన ఈ జడకు చివర జడకుచ్చులు అందంగా వేలాడేలా రూపొందించారు. మీనం ఆకృతిలో వచ్చే డిజైన్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. దానిపైన పచ్చలు, కెంపులు, పోల్కీలు పొదిగి చేసిన జడబిళ్లకు రెండు వైపులా ముత్యాలసరాలు ముగ్ధంగా అమరిపోయాయి. ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్‌వైట్ రంగు చీర రితికా మీర్‌చందానీ కలెక్షన్‌లోనిది.

# వేణుగానం జయప్రదం



వేణుగానం జయప్రదం రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది.. రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది..ఇంటి పనుల్లో తలమునకలైన ఆ గృహిణికి ఇంపైన వేణుగానం వినిపించింది. తను కూడా గాయని కావడంతో ఆ వాద్య సంగీతాన్ని మనసారా ఆస్వాదించింది. 'ఎవరిదో ఈ మురళీ గానం..' అనుకుంటూ తలతిప్పి చూసింది. తన కళ్లను తానే నమ్మలేకపోయింది. ఎదురుగా కూతురు.. జయప్రద. చేతిలో వేణువు. స్వరానికి తగ్గట్టు పిల్లనగ్రోవిని పలకరిస్తున్న ప్రాణవాయువు. అప్పటికి జయ వయసు పన్నెండు. జయప్రదా రామమూర్తి కుటుంబీకులు కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందినవారు. తాతల కాలంలోనే హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి వెంకటరమణ రామమూర్తి భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్ట్. తల్లి ప్రేమా రామమూర్తి సంగీత విద్వాంసురాలు. ఇంట్లో కర్ణాటక సంగీతం మారుమోగేది. తండ్రి శాస్త్రవేత్త కావడంతో అనేకానేక విషయాల మీద లోతైన చర్చలు జరిగేవి. కాబట్టే, 'ఫ్లూటిస్ట్ కాకపోయి ఉంటే కచ్చితంగా ఐఏఎస్ అధికారిని అయ్యేదాన్ని' అంటారు జయప్రద. వేణుగానం మీద మక్కువతో, పాకెట్ మనీలో నుంచి రూ.60 ఖర్చుపెట్టి ఫ్లూట్ కొనుక్కున్నారు జయప్రద. తొలిరోజుల్లో సొంతంగానే సాధన చేసినా.. ఆ తర్వాత నటేషన్ రమణి దగ్గర శిష్యరికం చేశారు. హరిప్రసాద్ చౌరాసియా సమక్షంలో కొంతకాలం సాధన చేశారు.

**సంగీతమా? చదువా?**

ప్రతి మనిషి జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. గడ్డుకాలం వచ్చి తీరుతుంది. జయప్రద కూడా అలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. తండ్రి అకాల మరణం ఆ కుటుంబంలో ఓ పెద్ద కుదుపు. చదువు, వేణుగానం.. ఏదో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఐఏఎస్ ఆలోచనకు స్వస్తి పలికారు. సంగీతాన్ని కెరీర్‌గా ఎంచుకున్నారు. 'ఏదైనా సాధించాలనుకుంటే మనసులో గట్టిగా సంకల్పించుకుంటే సరిపోతుంది' అనే మాట జయప్రద విషయంలో నిజమైంది. గొప్ప ఫ్లూటిస్ట్‌గా పేరు తెచ్చుకోవాలనేది ఆమె లక్ష్యం. అందుకు అనుక్షణం శ్రమించారు. కఠోర సాధన చేశారు. వందలాది ప్రదర్శనలిచ్చారు. అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఓసారి టెలివిజన్‌లో జయప్రద వేణుగానాన్ని తిలకించారు, ఆలకించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ద్వారా జయప్రదను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించారు. కచేరీ పెట్టించారు. 'ఎప్పటికైనా నువ్వు గొప్ప వేణుగాన విద్వాంసురాలివి అవుతావు' అంటూ ప్రశంసించారు.

**సినిమాల్లోకి..** దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'ఓం నమో వేంకటేశాయ' సినిమా ద్వారా జయప్రద వెండి తెర ఫ్లూటిస్ట్‌గా పరిచయం అయ్యారు. ఆ తర్వాత మరిన్ని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. 'బాహుబలి-2', 'వకీల్‌సాబ్' వంటి పెద్ద సినిమాలకూ పనిచేశారు. త్వరలోనే, సంగీత దర్శకుడు కోటి నేతృత్వంలో ఓ ప్రాజెక్టు కోసం పని చేయనున్నారు. తన వేణుగాన ప్రస్థానంలో జయప్రద ఎన్నో రికార్డులు సాధించారు. ఆమె ఇరవై రకాల ఫ్లూట్స్ వాయించగలరు. స్వరాల నాణ్యత వేణువు పైనే ఆధార పడుతుంది. కాబట్టే అస్సాం, బొంబై, చెన్నై, బెంగళూరు నుంచి వేణువులు తెప్పించుకుంటారు. అన్నమయ్య లక్ష గళార్చన కార్యక్ర మానికి గానూ.. ప్రపంచ రికార్డు నమోదు చేశారు. భారత సాంస్కృతి క శాఖ నుంచి నేషనల్ ఫెలోషిప్ కూడా అందుకున్నారు. కంచి పీఠం, శ్రీశైలం, గురువాయూర్, యాదాద్రి, వేములవాడ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఆస్థాన విద్వాంసురాలుగానూ ఉన్నారు జయప్రద.

**ప్రపంచ దేశాల్లో..** చదువుకునే రోజుల్లో ప్రపంచ పటంలో వివిధ దేశాల పేర్లు చూసి 'భూమి మీద ఇన్ని దేశాలున్నాయా? వీలైతే అన్నీ చుట్టేయాలి' అనుకునేవారు జయప్రద. ఆ కోరిక ఇప్పుడు నెరవేరింది. రష్యా, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ప్రదర్శనలిచ్చారు. వేల కచేరీలు చేసినా.. ప్రతి కచేరీని తొలి ప్రదర్శనగానే భావిస్తారు. అంతే శ్రద్ధగా శ్రోతల్ని అలరిస్తారు. కొన్నివేల కరతాళ ధ్వనులు ఆమె వేణుగాన ప్రతిభకు సాక్ష్యాలుగా నిలిచాయి. తన దగ్గరికి వచ్చేవారికి ఆమె చెప్పే మాట ఒకటే.. 'వేణుగానాన్ని నేర్చుకోవాలనుకుంటే, ముందుగా ఆ కళను ప్రేమించడం మొదలుపెట్టండి. ఉపాధిలా కాకుండా ఒక ఉద్యమంలా స్వీకరించండి. సాధన చేస్తూనే ఉండండి'.

# రాతి యుగం నగలు నయా ట్రెండ్



రాతి యుగం నగలు నయా ట్రెండ్ నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి

నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి. నయా ఫ్యాషన్ అన్న పదం నగలకు కుదిరినంతగా మరి దేనికీ సరిపోదేమో. ఖరీదైన బంగారు ఆభరణాలైనా, పాకెట్ ఫ్రెండ్లీ ఫ్యాన్సీ నగలైనా.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉంటాయి. కొత్తకొత్త డిజైన్లతో కొంగొత్త రూపాల్లో దర్శనమిస్తూనే ఉంటాయి.

చూడగానే జిగేల్‌మనిపించే రాళ్ల నగలుకూడా ఇప్పుడు నయా లుక్‌లో కనిపిస్తున్నాయి. నగను డిజైన్ చేశాక రాళ్లు కూర్చడం కాదు, రాయిని ఎంచుకున్నాకే నగను డిజైన్ చేస్తారిక్కడ. బంగారం విషయమే తీసుకుంటే పచ్చ, కెంపు, ట్యాంజనైట్‌లాంటి విలువైన రాళ్లను ఉపయోగిస్తున్నారు. వాటి మీద స్వర్ణాన్ని అల్లికలా రూపొందించి, చిన్నచిన్న వజ్రాలు, అమెరికన్ డైమండ్లను పొదుగుతున్నారు. ఈ తరహా ఉంగరాలు రాణీవారి అంగుళీకంలా చూడగానే ఆకట్టుకుంటాయి.

దాని మీద బంగారు తాపడంతో కళ్లను కట్టిపడేసేలా అలంకరించడం డిజైనర్ల పని. ఇదే తరహాలో కాలేజీ అమ్మాయిల కోసం ఏడీ స్టోన్, రైన్ స్టోన్, కలర్డ్ మార్బుల్, రెజిన్.. ఇలా రకరకాల రాళ్లతో ఫ్యాన్సీ నగలు రూపొందుతున్నాయి. ఈ మాడళ్లలో ఎక్కువగా సన్నటి గొలుసుకు తగిలించుకునేలా రంగురంగుల లాకెట్లు దొరుకుతున్నాయి. వాటికి తగ్గట్టు ఉంగరాలు, జుంకాలు కూడా వస్తున్నాయి.

# చట్టసభలో.. పట్టం



తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి.

పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది 2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే! ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా. అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి.

# వినూత్న.. సృష్టికర్త!



నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. చదువుకునే రోజుల్లోనే పర్యావరణానికి హాని కలిగించని నగలు తయారు చేయాలనే ఆలోచన వచ్చింది సృష్టి ఘనావత్‌కు. అలా, దేశంలోనే మొదటి బయోజువెలరీ బ్రాండ్ స్థాపకురాలైంది. '..అది కూడా సహజ సిద్ధంగా దొరికేవి, ఎంత సేకరించినా తరిగిపోని వాటితోనే నగలు తయారు చేయాలని సంకల్పించాను. అందుకే నా మనసు పూలు, పండ్లు, గింజలు, సుగంధ ద్రవ్యాల్లాంటి వాటి మీదికి పోయింది. వీటిని నగల్లో ఎలా ఇమడ్చాలనే కోణంలో చాలా కసరత్తు చేశాను. ఇది ఆరంచెల ప్రక్రియ. చివరి దశలో.. ఎక్కువకాలం మన్నేలా కోటింగ్ ఇస్తాం.



చివరగా ఇరవై నాలుగు క్యారెట్ల బంగారంతో పూత పూస్తాం. ఫినిషింగ్ తర్వాత అచ్చమైన బంగారు ఆభరణాల్లానే అనిపిస్తాయి. అన్నట్టు, ఇటీవల మేం తీసుకొచ్చిన స్పైస్ కలెక్షన్‌కు మంచి పేరొచ్చింది. ఇందులో లవంగాలు, దాల్చిన చెక్క, మొగ్గ, మిరియాలు, పువ్వు.. లాంటి మసాలా దినుసులతో చెవి దుద్దులు, బ్రేస్‌లెట్లు, గొలుసులు రూపొందించాం. ఇవి కాక ఖర్జూరాలు, శీకాకాయలాంటివీ మా ఆభరణాల్లో ఇమిడిపోయాయి. పర్యావరణాన్ని ప్రేమించే వారంతా ఈ నగల్ని ఇష్టపడుతారు' అంటారు సృష్టి. బయో జువెలరీ అంటే ప్రకృతికి మరింత అందాన్ని అద్దడమే!

# పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

ఆరు నుండి ఎనిమిది వారాల వయసుగల నారును పొలములో నాతవలెను. ఆగష్టు, సెప్టెంబరు మాసము బీడీ పొగాకు, సెప్టెంబరు, అక్టోబరు మాసములు నాటు పొగాకు నాట్లు వేయుటకు అనువైనవి. బీడీ పొగాకు మొక్కలకు 75ఐ75 సెం.మీ దూరము, నాటు పొగాకుకు 70ఐ70 సెం.మీ దూరము ఇవ్వవలెను.అరోగ్యవంతమైన నారు మొక్కలు పొగాకు పంట అధిక దిగుబడికి, నాణ్యతకు ప్రథమ సోపానము. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ గత 6 దశాబ్దాలుగా ఆరోగ్యవంతమైన నారు మడులను పెంచడానికి, నాణ్యత గల పొగాకును పండించడానికి కృషి చేస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులను కనుగొని, వ్యవసాయంలో ఖర్చుతగ్గించడానికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది.

ప్రధాన పొలంలో మొక్కల స్థానాన్ని నిలువుగా, అడ్డంగా నడిపి గుర్తిస్తారు. పరస్పరం ఖండించుకునే బిందువుల వద్ద నారు మొక్కలు జాగ్రత్తగా నాటుతారు. నాటి సమయంలో తగినంత తేమ ఉండేట్లు చూస్తే వారు మొక్కలు స్థిరపడతాయి. వానలు లేకపోతే నాటి స్థలాలకు నారు మొక్కలు నాటే ముందు కుండతో నీరు పోస్తారు.

**ఎరువుల యాజమాన్యం:**

ఒక హెక్టారు బీడీ పొగాకుకు 110 కిలోల నత్రజని, 70 కిలోల పాస్పరసు 50 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను, నాటు పొగాకుకు 40 కిలోల నత్రజని, 50 కిలోల పాస్పరము, 50 కిలోల భాస్వరాన్నిచ్చే రసాయనక ఎరువులు వాడాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి నాటడానికి ముందు, నాటిన 25-30 రోజుల లోపల వేసుకోవాలి. భాస్వరము, పొటాష్ ఎరువులను ఒక మోతాదులో వేయాలి. పొటాష్ ఎరువును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాలి. ఎరువులను మొక్కలను నాటుటకు ఒక వారము రోజులు ముందుగా మొక్కలు నాటు దాళ్ళలో, నాగటి చాళ్ళు తీసి వేయాలి.

సేద్యం మూడు పళ్ళ గొర్రుతో గాని, గుంటకతో గాని చేయవలెను. నేలలో వున్న తేమను బట్టి పైరు పెరుగుదలను బట్టి చేనులో వున్న కలుపును బట్టి ఎడసేద్యము చేసుకొనవలెను.మొగ్గ ప్రారంభమయ్యే దశలో బీడి పొగాకులో 14 నుండి 16 ఆకులు, నాటు పొగాకులో 16 నుండి 18 ఆకులు వుంచి కొమ్మ త్రుంచవలెన్. కొమ్మ తుంచిన నాలుగైదు రోజులలో పిలకలు వచ్చుట ఆరంభమగును. అందువలన ప్రతి ఐదు, ఆరు రోజులకు ఒకసారి చేతితోగాని లేక రసాయనిక మందులతో గాని పిలకలను తీసివేయవలెను.

పెండిమిథాలిన్ 1.5% లేదా డెకెనాల్ 7% లేదా రాయల్డన్ 4% లేదా నీమ్ ఆయిల్ ఎమల్షన్ 35% వాడి పిలకలు రాకుండా నివారించుకోవచ్చును. నత్రజని అమ్మోనియం ఫాస్పేట్ రూపములోను భాస్వరమును, సింగిల్ సూపర్ ఫాస్పేట్, డై అమ్మోనియం ఫాస్పేటు రూపములోను మరియు పొటాషియంను సల్ఫేటు ఆఫ్ పొటాష్ రూపములో వేయాలి. నికోటియానా టబాకమ్ వంగడాలను దేశీ రకాలు అంటారు. వాటికి పొడవైన మొక్కలు, పొడవైన, వెడల్పైన ఆకులు. సాధారణంగా పింక్ పువ్వులు ఉంటాయి.టబాకమ్లో ప్రత్యేక వంగడాలు సిగరెట్, బీడి, హుక్కా నమలటం, నశ్యం పొగాకుకు దొరుకుతాయి. పొగాకు కింద వున్న మొత్తం విస్తీర్ణంలో 25% ఎఫ్.సి.వి.కింద 31% బీడి, 26% నమిలేది, హుక్కా 7.5% నాటు, 10.5% చుట్ట, చెర్రూట్లు లంక, బ పొగాకులు సాగు చేయబడుతున్నాయి. పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

**సాగుచేసే వంగడాలు:**

ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా సిగరెట్ పొగాకు, నాటు పొగాకు, బర్లీ పొగాకు, బీడి పొగాకు సాగు చేస్తారు.

**సిగరెట్ రకాలు:**

ముఖ్యమైన సాగుచేసే వంగడాలు: ఎఫ్.సి.వి. పొగాకు, కేంద్రపోగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ) స్పెషల్, కనకప్రభ, ధనబాయి, డెలెస్ట్, వర్జీనియాగోల్డ్, వైట్ గోల్డ్, 16/103 నాటు పొగాకు రకాలు: తోక ఆకు యన్ -1, కర్ర విత్తనం యన్-2, నీటివిత్తనం, కందుకూరు పెద్ద, సురకత్తి, జవలన్, ఏనుగుదేవి, సంఘుమెడ విత్తనం, గొర్రెగొమ్ము, డి.జి. -3, యన్.జి-3, డి.ఆర్ 1. బర్లీ పొగాకు రకాలు: అతి సామాన్యంగా పెంచే వంగడాలు: 1. బర్జీ-21, 2. కెపై-8 3. కెపై-16,4, హెచ్.డి.బి.ఆర్.జి. తలలు నరకటం, పిలకలు తీసివేయటం: (ట్రాపింగ్, డిసక్కరింగ్)

తల నరకడం (టాపింగ్) చర్యలో పుష్పగుచ్చం బయటకు వచ్చే ముందుగాని, వచ్చిన తరువాత గానీ కొనమొగ్గను తీసివేయడం జరుగుతుంది. తలనరికిన తర్వాత గ్రీవపు మొగ్గలు క్రియాశీలమై పిలక అనే ప్రకాండాలను ఉత్పత్తి చేస్తాయి. పిలకలు తీసివేయటాన్ని “డీ సక్కరింగ్” అంటారు. తల నరకటం పిలకలు తీసివేయటం. లక్ష్యం, మొక్క పోషకాలను పుష్పాలకు విత్తనాలకు పోకుండా ఆకులకు మళ్ళించటమే. ఫలితంగా ఆకు పరిమాణం పెరుగుతుంది. పొగాకు దిగుబడి, నాణ్యత పెరుగుతాయి.

మొదటి పువ్వు తెరుచుకున్నప్పుడు మామూలు టాపింగ్ క్రింద తక్కువ



టాపింగ్తో పోలిస్తే అదే సమయంలో చేస్తారు. కానీ అదే సమయంలో మరో 2 ఆకులు ఎక్కువ తీస్తారు. టాపింగ్ లేనిదానితో పోలిస్తే గరిష్ట క్యూరింగ్ చేసిన ఆకు దిగుబడి లభిస్తుంది. అయితే తేలిక నేలల్లో పెంచిన ఎఫ్.సి.వి.పొగాకును మాత్రమే టాపింగ్ చేస్తారు.

కానీ ఇదే పొగాకు భారీ నేలల్లో లేదా ఎరువు వేసిన నేలల్లో టాపింగ్ చేయరు. పిలకలు పట్టుకోవడానికి వీలుగా ఉండే పరిమాణం చేరుతుండగా సాధారణంగా 2,3 సార్లు పిలకలను చేతితో తీసిస్తారు. పిలకలు తొలగించిన వెంటనే ఆకు, కాండం కలిసి చోట ఒక చుక్క కొబ్బరి నూనె వేసి పిలకలను అదుపులో ఉండవచ్చు. ఈ నూనె గ్రీవపు మొగ్గల అభివృద్ధిని నిరోధిస్తుంది. అయితే ఆకులపై పడినచో ఆకు నాణ్యత దెబ్బతింటుంది. అందువలన సి.టి./ఆర్. ఐ వాళ్ళు 'సక్కరవుట్ 3.5% మొక్కకు 10 మిల్లీలీటర్లు చొప్పున పైనుండి 5-6 ఆకుల మొదళ్ళలో వేయుట ద్వారా లేక వేప నూనె ఎమల్షన్ రసాయనం వాడుట ద్వారా పిలకలను నిరోధించవచ్చును.

పంట బాగా పెరిగితే టాపింగ్ ఆలస్యంగా చేయడం మంచిది. ఉత్తరం వైపు తేలిక నేలల్లో సాగుచేసి పొగాకులో బడ్ టాపింగ్ 24 ఆకులు ఉంచి, తరువాత దక్షిణ వైపు తేలిక నేలలు, సాంప్రదాయ నల్లనేలల్లో లేత ఆకుపచ్చ రకాలను మొదటి పుష్పం విచ్చుకునే దశలో, నీటి ఆధారిత / వర్షాధార నాటు పొగాకులో 14-16. ఆకులు ఉంచి, లంక పొగాకులో 12-14 ఆకులు ఉంచి మిగిలినవి తీసేస్తారు. బర్జీ పొగాకులో గోదావరి జిల్లా, గుంటూరు, తెలంగాణాలో వరుసగా 21-24 ఆకుల స్థాయి వద్ద, 14-16 ఆకుల స్థాయివద్ద, 24-26 ఆకుల వద్ద చేస్తారు.

# వ్యవసాయ వ్యర్థాలతో ఎన్నో లాభాలు..!



వ్యవసాయ రంగంలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, ప్రత్తి, చెరకు, మరియు ఇతర వాణిజ్య పంటల నుండి పలు రకాలైన వ్యర్థాల ఉత్పత్తి జరుగుతుంది. ఈ వ్యర్థాలను వృధాగా వదిలివేయకుండా ప్రత్యామ్నయాలుగా వినియోగిస్తే, వీటి నుండి పలు ప్రయోజనాలు పొందవచ్చు.

**సేంద్రియ ఎరువుగా...** వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ ఎరువు గా వినియోగిచడం మనకు తెసిన పద్దతే.. ఎప్పటికి నుండో చేస్తున్నదే. ఒక హెక్టార్ భూమిలో గల వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ ఎరువు గా తయారు చేస్తే సుమారు 3టన్నుల వరకు సహజ పోషకాలు నేలకు అందిచవచ్చు. వరి గడ్డిని పశువులు కొట్టంలో పరిచి పశువులు వ్యర్థాలను సేకరించి వ్యవసాయ భూములలో వేస్తే 2-3 కిలోల సహజ నత్రజని లభిస్తుంది. పశువుల వ్యర్థాలను ఎరువుగా వినియోగిస్తే సేంద్రియ ఎరువుల వినియోగం పెరిగి రసాయన ఎరువుల వినియోగంను తగ్గించవచ్చు.

**పశువుల దాణాగా...** పంటల కోత తరువాత వ్యసాయ వ్యర్థలను సాధారణంగా పశువులకు మేతగా వేస్తారు. అయితే ఈ వ్యర్థాలను నేరుగా పశువుల దాణా గా వినియోగిస్తే తక్కువ పోషక విలువలు కలిగి ఉండడం వలన తక్కువగా జీర్ణమవుతాయి. అందుచేత ఈ వ్యర్థాలకు పోషక విలువలు జోపించుడానికి వీటికి యూరియా మరియు మోలాసిస్ వెయ్యాలి దీనితో పశువులు వీటిని సులువుగా జీర్ణం చేసుకోగలుగుతాయి. పప్పు జాతి పంటల వ్యర్థాలను పశువులు దాణాగా వేస్తే అధిక పోషకాలు పశువులకు చేరి పాలు, మాంసం ఉత్పత్తులు పెరుగుతాయి.

**శక్తివనరులుగా...** వ్యవసాయ వ్యర్థాల నుండి శక్తిని పొందడానికి ప్రస్తుత కాలంలో పర్యావరణ పరంగా ప్రాముఖ్యతను సంతరించుకుటుంది . ఈ వ్యర్థాలను శక్తి వనరులుగా ఉపయోగిచడం వలన తిరిగి పెట్రోలియమ్, బొగ్గు వంటి సహజ వనరులు భారం తగ్గిచబడుతుంది. అంతే కాకుండా వ్యవసాయ వ్యర్థాలను విలువ చేయడం సులభం. వీటి నుండి శక్తిని పొందడానికి తక్కువ ఖర్చు అవసరం అవుతుంది. వ్యర్థాల నుండి శక్తిని పొందడానికి మరియు ప్రకృతి పరంగా కూడా ప్రయోజనకారిగా ఉంటాయి.

**ఇంధన నూనెగా...** వ్యవసాయ వ్యర్థాలు ఉండే లీగ్నన్, సెల్లులోస్ ల నుండి మిధనల్, ఇధనాల్ వంటి జీవసంధ నూనెలను తయారు చేయవచ్చు. బయోమీదనేషన్ అను ప్రక్రియా ద్వారా వ్యవసాయ వ్యర్థాలను నశింపజేసీ , వాటి నుండి నాణ్యమైన బయోగ్యాస్ మరియు ఇంధన నూనె లభిస్తుంది. ఇధన నూనెతో పాటుగా ఈ వ్యర్థాల నుండి లభించే అవశేషాలను వ్యవసాయ భూములకు ఎరువుగా వాడవచ్చు.వ్యవసాయ వ్యర్థాలను పంట కాలం తరువాత అలాగే వదిలివెయ్యకుండా తిరిగి చాలా రకాలల్లో వినియోగించి వ్యవసాయ దిగుబడులను పెంచవచ్చు.పంట వ్యర్థాలను అదే నేలలో కలియ దున్నడం వలన తరువాత పంట కాలానికి సహజ సిద్ధంగా సేంద్రియ పదార్థం అదించబడుతుంది. వ్యర్థాలను నేలపై సహజంగా వాడడం వలన నేలలోని తేమను పరిరక్షిస్తుంది.వ్యర్థాలు కుళ్ళి నేలలో చేరి నేల స్వభావన్నీ మార్చి పోషకాలు, ఎంజైముల స్థాయిని స్థిరపరుస్తాయి. నేలలోని సహజ నత్రజని అనుకూల పరిస్థితులు ఏర్పరుస్తాయి.పంటను ఆశించే చీడపీడలు, గ్రుడ్లును కప్పి ఉంచితే తరువాత పంట కాలంలో వాటి ఉధృతి ని తగ్గిస్తాయి. వ్యవసాయ వ్యర్థాలను వృధా పోనివ్వకుండా సమర్థంగా వినియోగిస్తే వ్యవసాయ దిగుబడులను పెంచుకోవడమే కాకుండా, సామాజికంగా, పర్యావరణ పరంగా వాటి నుండి మంచి దిగుబడి పొందవచ్చు.

# దూడల పోషణలో మెలుకువలు..!



మేలైన యాజమాన్యంవల్ల దూడలు త్వరగా ఎదిగి, 2 1/2 సంవత్సరాలకు ఎదకు రావాలి. 3 1/2 సంవత్సరాల వయస్సులోనే మొదటి ఈత ఈని, పాలివ్వాలి. అప్పుడే రైతు ఒక పశువు జీవితకాలంలో ఎక్కువ పాలను పొంది అధిక లాభాలు ఆర్జించే అవకాశ%శీ% ఉంటుంది. నేటి దూడలే రేపటి పాడిపశువులు కనుక దూడల పోషణ, ఆరోగ్య పరిరక్షణ, ప్రత్యుత్పత్తి వంటి విషయాల్లో తగు జాగ్ర త్తలు పాటిస్తే పాడిపరిశ్రమ ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చు.

పుట్టిన దూడల గురించి జాగ్రత్తలు: ఆవుదూడల కంటే 3 నెలల వయ స్సున్న గేదె దూడల్లో ఎక్కువ మర ణాలు సంభవిస్తాయి. కావున 3 నెలల వరకు ఆరోగ్య పరిరక్షణముఖ్యం. పుట్టిన వెంటనే దూడపై ఉన్న శ్లేష్మ (జిగట)ను పరిశుభ్రమైన 4-5 నెలలు గోనె సంచితో తుడవాలి. ముక్కు లోని జిగట పిండివేయాలి.పుట్టిన అరగంట నుంచి గంట లోగా దూడ నిలబడుతుంది.

దూడ బొడ్డును 11000 పొటా షియం పర్మాంగనేటు ద్రావణంతో బాగా కడిగి శుభ్రం చేయాలి. బొడ్డును రెండున్నర అంగుళాల దారంతో కట్టి, మిగతా భాగం కత్తిరించి, టింక్చర్ ఆయోడిన్ పూయాలి. అలా చేయడంవల్ల బొడ్డు రంధ్రం మూసుకుపోయి, బొడ్డు వాచి, చీముపట్టడం, శ్వాసకోశ జబ్బులు, కీళ్ళవాపులు మొదలైన రోగాల నుంచి దూడలను కాపాడవచ్చు.

దూడ కట్టే ప్రదేశం పొడిగా, మురికి లేకుండా బాగా గాలివెలుతురు ప్రసరించేలా ఉండాలి. మండు వేసవిలో దూడలపై గోనెసంచులు కప్పి నీటితో తడపాలి. గేద దూడలు పుట్టినప్పుడు 30-40 కిలోల బరువుంటాయి. పుట్టిన గంటలోపే దూడ బరువులో పదో వంతు అనగా సుమారు రోజుకు మూడు లీటర్ల జున్ను పాలు తాగించాలి.

జున్ను పాలలో వ్యాధినిరోధక శక్తి నిచ్చే విటమిన్ 'ఎ' మాంసకృ తులు ఉండటంవల్ల దూడకు 24 గంటల్లో తాగినన్ని జున్ను పాలివ్వాలి. మూడు రోజులు జున్ను పాలు తాగించి, ఆ తర్వాత తల్లి నుంచి వేరుచేసి మామూలు పాలు తీసి పాత్రల్లో పోసి తాగించవచ్చు.

జున్ను పాలు లభించని ఎడల పావులీటరు వేడినీళ్లలో ఒక గుడ్డు కలిపి, అర స్పూన్ ఆముదం నూనె, 10,000 యూనిట్ల విట మిన్ ఏ, అరలీటరు వేడిపాలు, 50-60 మి.గ్రా. అరోమైసిన్రోజుకు మూడుసార్లు తాగించాలి.మోతాదుని మించి పాలు తాగిస్తే అజీర్తివల్ల దూడ పారుకుంటుంది.పాలలో కాల్షియం తప్ప దూడ పెరుగుదలకు దోహదపడే ఇనుము, మైలతుత్తం (కాపర్), జింక్, మాంగనీసు లాంటి ఖనిజ లవణాలుండవు. కనుక ఖనిజలవ ణాలు గల ఇటుకలను దూడలు న్నచోట వేలాడకట్టాలి.నెలలోపు దూడలను బయటకు వదిలినపుడు నోటికి బుట్టలు కట్ట డంవల్ల మట్టి తినటం అరికట్టవచ్చు.

పోషణ: సాధారణంగా పోషణ సరిగా ఉంటే గేదె దూడలు రోజుకు 400-500 గ్రా. చొప్పున పెరిగి, ప్రత్యుత్పత్తి వ్యవస్థ త్వరగా వృద్ధిచెంది, 25-35 నెలల వయస్సులో 450-500 కిలోల బరువు పెరిగి ఎద కడతాయి. పోషక పదార్థాల లోపాలున్నప్పుడు, గిడసబారి కుర మేతలు చగా ఉండటం, పొట్టకింద నీరు చేరటం, వెంట్రుకలు అస్తవ్యస్తంగా మారటం, వెంట్రుకలు రాలటం, మేత బారిన ప తొట్లు, నీటి తొట్లు, నేలను నాకటం, ఒకదాన్నొకటి నాకటం లాంటి లక్షణాలకు లోనై వ్యాధులకు లోనవు తాయి.

ఆరోగ్య పరిరక్షణ: దూడలు వ్యాధి మేత బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పొడిగా, శు భ్రంగా, గాలి, వెలు వల తురు బాగా ఉండాలి.

మేత తొట్లు, నీటితొట్లు, సున్నంతో బాగా వారాని కోసారి కడిగి శుభ్రమైన నీరు ఇవ్వాలి. పేడ ఎప్పటికప్పుడు తీసివేయడం వల్ల ఈగలు, ఇతర క్రిములు దూ పాలు వృద్ధి చెందవు. వ్యాధిని వ్యాపింపచేసే ఈగలు, పిడుదులు, చీమలు, నల్లులు క్రిమిసంహారక మందులు వాడి నివారించాలి. దూడ పుట్టిన 5-6 రోజుల్లో అపరిశుభ్రత పరిసరాల వల్ల, పాలు పరిశుభ్రంగా లేనిచో దూడలలో తెల్లపారుడు వ్యాధి వల్ల మరణిస్తాయి. వెంటనే గుర్తించి మాత్రలు/ బిళ్లలు వెయ్యాలి.దూడ పుట్టిన తరువాత ప్రతినెలకొకసారి నట్టల మందులు వాడి ఏలికపాములు, బద్దెపురుగుల, పొట్ట జలగల బారి నుండి దూడలను రక్షించాలి.

పాడికి ఆధారం పచ్చి మేత. పచ్చి మేత మేపిన పశువులు ఆరోగ్యం గా ఉంటాయి. పశు గ్రాసాలను పుష్కలంగా మేపడం వల్ల 25% పాల దిగుబడి పెరుగుతుంది.పశుగ్రాసాలలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు అధికంగా లభ్యమవుతాయి. కాబట్టి పశు గ్రాసాల వాడకం వల్ల ఖరీదైన సమీకృత దాణాపై ఖర్చు తగ్గి పాడి పరిశ్రమ లాభదాయక మవుతుంది. పశుగ్రాసాల సాగును ఆహార ధాన్యాలకు, వాణిజ్య పంటలకు అంతరాయం కలుగకుండా చేపట్టవచ్చు.

పశుగ్రాసాల సాగుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించలేనివారు, కూరగాయలు సాగు చేయువారు, తోటలున్నవారు, బీడుభూములున్న వారుకూడా సాగు చేయడానికి అనువైన పశు గ్రాసాలు అందుబాటులో ఉన్నాయి. పశుగ్రాసాలను వాణిజ్యపరంగా పెద్ద ఎత్తున సాగు చేసి , అమ్మి ఆదాయం పొందే అవకాశాలున్నాయి. పశుగ్రాసాల వాడకం వల్ల పశువుల్లో పునరుత్పత్తి ప్రక్రియ ఉంటుంది. ప్రత్యేకంగా పశుగ్రాసాలకు భూమి కేటాయించలేని వారు ఇతర పంటల సాళ్ళ మధ్య మిశ్రమ పంటగాను, పండ్ల తోటల సాళ్ళ మధ్య పశు గ్రాసం పండించడం అలవాటు చేసుకోవాలి. వాతావరణం, నీటి వనరులను బట్టి వ్యవసాయంతో పాటు పచ్చిమేతలు సాగు చేసుకోవడం మంచిది. ఈ విధంగా చేయడం వల్ల పశుగ్రాసాల కొరత తగ్గించవచ్చు.పశు గ్రాస రకాలు : పశుగ్రాసాలు పంట కాలం బట్టి ఏకవార్షికలు, బాహు వార్షికలు విభజించవచ్చు. ఒక సంవత్సరం కాలంలో పంట పూర్తి అయి ఒకటి అంతకు మించిన కోతలలో పశుగ్రాస దిగుబడినిచ్చే రకాలను ఏకవార్షికలు అంటారు. బాహు వార్షికలు అనగా ఒకసారి నాటితే 4-5 సంవత్సరాల పాటు పలు కోతలలో దిగుబడి ఇచ్చే రకాలు.

పశుగ్రాసాల ఎంపిక : ఒకటి లేదా రెండు పాడి పశువులు గల సన్న మరియు చిన్నకారు రైతులు తమ పొలం మరియు ఇంటి చుట్టూ సుబాబుల్ లేదా అవిస లాంటి పశుగ్రాసపు చెట్టు వేస్తె సంవత్సరం పొడవునా రోజుకు 10-12 కిలోల పచ్చి మేత లభిస్తుంది. అర ఎకరం భూమిలో నీటి ఆధారంగా పండించే పశుగ్రాసాలతో రెండు పాడి పశువులను లాభసాటిగా పోషించవచ్చు.పశుగ్రాస ఎంపికలో నీటి వసతి ముఖ్య పాత్ర వహిస్తుంది. నీటి పారుదల సక్రమంగా ఉండి భూమిని కేవలం పశుగ్రాసాల సాగుకి కేటాయించినచో బహువార్షికలు వేసుకోవాలి. పశువులకు పచ్చి మేత వేసేటప్పుడు గడ్డి జాతి పశుగ్రాసం సాగు చేసే వారు. పచ్చి మేతకు సద్వినియోగం: పాడి పశువులకు రోజుకు 30-40 కిలోల పచ్చి మేత అవసరం ఉంటుంది. పచ్చి మేత పుష్కలంగా అందిస్తే 5 లీటర్ల పాల దిగుబడి ఎలాంటి దాణా అవసరం లేకుండా పొందవచ్చు. పశు గ్రాసాన్ని ముక్కలుగా కత్తిరించి మేపాలి. దీని వల్ల పశువులకు 10-15 % ఎక్కువ గ్రాసాన్ని సంగ్రహిస్తాయి.దీని వల్ల 70% మేరకు మాత్రమే తిని కండలను తొక్కి మల, మూత్రాలతో పాడు చేస్తాయి. చిన్న చిన్న ముక్కలుగా కాండాలను కత్తిరించి మేపితే 90% మేత సద్వినియోగం అవుతుంది. అనేక రకాల పశు గ్రాసాలను కలిపి వృధా కాకుండా ఒకేసారి వినియోగపడే నట్లు చేయవచ్చు. ముక్కలుగా కత్తిరించిన గ్రాసాన్ని బస్తాలో నింపి సులభంగా తక్కువ స్థలంలో నిల్వ చేయవచ్చు. రవాణా చేయడం కూడా సులభంగా ఉంటుంది. ముక్కలు చేసిన పశుగ్రాసాలలో విటమిన్లు, ఖనిజ లవణాలు, మోలాసిస్ వంటివి తేలికగా కలపవచ్చు. రుచి కూడా పెరుగుతుంది. కాబట్టి ఎక్కువ పశువులున్నా రైతులు చాప్ కట్టర్ యంత్రంతో పచ్చి మేతను కత్తిరించాలి.

# టాప్ యాంగిల్ అందాలతో కియారా



ఎంఎస్ ధోనీ సినిమాతో బాలీవుడ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ. ఈ అమ్మడు తెలుగు లో భరత్ అనే నేను మరియు వినయ విధేయ రామ సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా ల్లో భరత్ అనే నేను మంచి విజయాన్ని సొంతం చేసుకోగా వినయ విధేయ రామ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. మరో వైపు బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఈ అమ్మడు హీరోయిన్ గా అక్కడ ఏడాదికి రెండు మూడు సినిమాలు వస్తూనే ఉన్నాయి. పెళ్లి తర్వాత కూడా కెరీర్ ఏమాత్రం జోరు తగ్గలేదు. ఈమె జోరు టాలీవుడ్ లో కూడా కంటిన్యూ అవుతోంది. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న గేమ్ ఛేంజర్ సినిమా లో నటిస్తోంది. %ఖాశ్రీంశీ =ఝుఎ% - అక్కడ కాక పుట్టిస్తోన్న కుర్రాళ్ల త్రయం! ఇంత బిజీగా ఉన్న కియారా అద్వానీ అందాల ఆరబోత విషయంలో తనకు తానే సాటి అన్నట్లుగా హాట్ ఫోటో షూట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. మోడలింగ్ లో ఈ అమ్మడి సందడి అంతా ఇంతా కాదు. ఇక ఈ అమ్మడు కవర్ పేజీ ఫోటో స్టిల్స్ ఆహా ఓహో అన్నట్లుగా ఉంటాయి అనడంలో కూడా సందేహం లేదు. తాజాగా ఈ ఫోటోతో ఫ్యాన్స్ మతి పోగొట్టినంత పని చేసింది. బ్లాక్ పాయింట్ తో బ్లూ జీన్స్ టాప్ తో క్లీ వేజ్ షో చేస్తూ మతి పోగొట్టింది. టైట్ జీన్స్ తో ఈ అమ్మడి అందాల ఆరబోత కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఒక వైపు సినిమా ల్లో అందాల ఆరబోత చేస్తూ మరో వైపు ఇలా సోషల్ మీడియాలో అందాల విందు చేస్తూ తెగ హడావిడి చేస్తోంది.

## అప్సరను మించే అందమైన మౌనీ.. గ్లామర్ ట్రీట్



మౌనీరాయ్ అందరికీ సుపరిచితమే. ముందుగా హిందీ సీరియల్స్ లో తన కెరీర్ ని మొదలుపెట్టింది. అలానే అందరికీ పరిచయం అయ్యింది. ముఖ్యంగా నాగిని సీరియల్ లో ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోయారు. నిజంగా నాగిని ఉంటే, తనలానే ఉంటుందా అనేలా తన నటనతో అలరించింది. ఆ తర్వాత నాగినీ కి సీక్వెన్స్ చాలా వచ్చాయి. కానీ, మౌనీ రాయ్ చూపించినంత గ్రేస్ ఇతర నటీమణులు చూపించలేకపోయారు. ఇలా, సీరియల్స్ లో మెప్పించిన తర్వాత ఆ క్రేజ్ తో సినిమాల్లోకి అడుగుపెట్టింది. రణవీర్, అలియా భట్ జంటగా నటించిన బ్రహ్మాస్త్ర మొదటి భాగంలో ఏకంగా విలన్ పాత్రలో నటించింది. ఈ అందమైన విలన్ కు అందరూ దాసోహమైపోయారు. ఈ మూవీతో ఆమె కేవలం ఉత్తరాది ప్రేక్షకులకు మాత్రమే కాకుండా, దక్షిణాది ప్రేక్షకులను కూడా అలరించింది. ఇక్కడ కూడా ఆమెకు ఫ్యాన్స్ పెరిగిపోయారు. %ఖాశ్రీంశీ =ఝుఎ% - పిక్ టాక్ : టాప్ యాంగిల్ అందాలతో కియారా కాగా, మౌని రాయ్ సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన ఫోటోలు షేర్ చేసి ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్ లో మెరిసింది. బ్లాక్ కలర్ మ్యాక్సీ డ్రెస్ కాగా, కోల్డ్ షోల్డర్స్ డిజైన్ చేసి ఉన్నాయి. ఈ డ్రెస్ ఆమె ఒంటికి అతుక్కుపోయి ఉంది. ఆమె సొగసులు స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా ఆమె థైస్ మరింత ఆకర్షణీయంగా కనపడుతున్నాయి. ఇక, తన డ్రెస్ కి మ్యాచ్ అయ్యేలా బ్లాక్ కలర్ హై హీల్స్ ధరించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. లైకుల వర్షం కురిపిస్తున్నారు. హాట్ , క్యూట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, బ్రహ్మాస్త్ర తర్వాత మౌని రాయ్ కి ఆఫర్లు క్యూలు కడుతున్నాయి. ఇటీవల కేజీఎఫ్ లో ఓ స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ఇలాంటి మరిన్ని ఆఫర్లు ఆమెకు వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇండస్ట్రీలో చాలా కాలం నుంచి ఉంటున్నా, ఇంకా ఆమె అందానికి తగినంత గుర్తింపు మాత్రం రాలేదనే చెప్పాలి. మరి ఫ్యూచర్ లో ఆమెకు ఎలాంటి ఆఫర్లు వస్తాయో చూడాలి.



## జిగేల్ డ్రెస్సింగ్ డ్రెస్సింగ్‌లో జాన్వీ హొయలు





బాలీవుడ్ బ్యూటీ జాన్వీకి స్పెషల్ గా పరిచయం అవసరం లేదు. శ్రీదేవి కూతురిగా సినిమాల్లోకి రాకముందు నుంచీ పరిచయమే. ఆ హోదాలోనే ఇండస్ట్రీలోనే అడుగుపెట్టింది. జాన్వీ తన సినీ కెరీర్ మొదలుపెట్టి ఐదేళ్లు అవుతోంది. అయితే, ఇప్పటి వరకు చెప్పుకోదగిన హిట్ మాత్రం అందుకోలేకపోయింది. తాజాగా, ఈ బ్యూటీ 'బవాల్'అనే మూవీలో నటించింది. ఈ మూవీలో ఆమెకు జోడిగా వరుణ్ ధావన్ నటించారు. సాజిద్ నడియద్ వాలా నిర్మించిన ఈ సినిమాకి, నితేశ్ తివారి దర్శకత్వం వహించాడు. డైరెక్ట్ గా ఓటీటీలో విడుదల కాగా, బాగానే ఆకట్టుకుంది. దక్షిణాదిన కూడా సత్తా చాటేందుకు ట్రై చేస్తోంది. %ఖాశ్రీంశీ =ఝుఎ% - అక్కడ కాక పుట్టిస్తోన్న కుర్రాళ్ల త్రయం! కాగా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ఈ క్రమంలో ఆమె తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ఆ వీడియోలో ఆమె వివిధ రంగుల దుస్తుల్లో మెరిసిపోయింది. అన్నీ జిగేల్ జిగేల్ మనే దస్తులు కావడం విశేషం. ఈ వీడియో ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఒక్కో రంగు డ్రెస్ లో ఒక్కోలా ముస్తాబై, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఇక, ఈ బ్యూటీ తెలుగులో దేవర మూవీతో గ్రాండ్ గా లాంఛ్ కాబోతోంది. తెలుగులో మొదటి సినిమానే ఆమెకు ఎన్టీఆర్ తో కలిసి నటించే అవకాశం రావడం విశేషం. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. ఈ మూవీలో జాన్వీ లుక్ ని గతంలోనే రివీల్ చేశారు. ఈ మూవీలో ఆమె డీగ్లామర్ లుక్ లో కనిపిస్తుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, మరో వైపు ఈ బ్యూటీ తమిళంలోనూ అడుగుపెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓ సినిమా ఒకే అయినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.బ్యాలెన్స్ గా అటు తెలుగులోనూ, ఇటు తమిళంలోనూ తన కెరీర్ ని కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరసగా, రెండు హిట్లు పడితే, ఇక దక్షిణాదిన జాన్వీ కెరీర్ కి ఎలాంటి డోకా లేదనే చెప్పొచ్చు.